# అభివృద్ధి చేశా.. ఆదరించండి

## అవినీతి కాంగ్రెస్ కావాలా..? పథకాల బీఆర్ఎస్ కావాలా..?

- బీఆర్ఎస్ సర్కారుతోనే అన్ని వర్గాలకు న్యాయం
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




నాగోలు డివిజన్ రాక్‌టౌన్ కాలనీలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో, ఉదయ్‌నగర్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్బీనగర్ జోన్‌బృందం, నవంబర్ 1: ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఆశీర్వదించి గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చంపాపేట ఉదయ్‌నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం, నాగోలు డివిజన్ రాక్‌టౌన్ కాలనీ పార్కులో వాకర్స్‌తో సమావేశం, హస్తినాపురం శ్రీరాంనగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాల్లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పదకొండు డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో రాక్‌టౌన్ కాలనీలో పార్కు వివాదం కోర్టులో ఉన్నందున ఇబ్బందులు కలిగాయని, తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాలనీల్లోని ప్రజలు పార్కుల్లో వాకింగ్ చేస్తున్నారని అన్నారు. పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో చాలా మంది ఉపయోగిస్తున్నారన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్మన్‌ఘట్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, తూర్పాటి చిరంజీవి, గజ్జల మధుసూదన్‌రెడ్డి, కుంట్లూరు వెంకటేశ్ గౌడ్, ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, సుంకోజు కృష్ణమాచారి, రాజిరెడ్డి, మహేశ్‌రెడ్డి, మాధవరెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### వేలాది కోట్లతో అభివృద్ధి చేశా..

కోర్టు కేసులో ఉన్న పార్కు స్థలాన్ని కాలనీకి దక్కేలా చేయడంలో తాను ప్రధాన భూమిక పోషించానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం నాగోల్ డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలో మార్నింగ్ వాకర్స్‌ను కలుసుకున్న ఆయన నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సదరు పార్కు స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామని తెలిపారు. పార్కులో ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేసి ప్రజలు నిత్యం వ్యాయామం చేసుకునేలా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. వేలాది కోట్ల రూపాయలతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రశాంత్‌గౌడ్, తూర్పాటి చిరంజీవి, మహేశ్‌రెడ్డి, మాధవరెడ్డి, వినోద్‌రెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బంజారాకాలనీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి

### అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా.. మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చంపాపేట డివిజన్ పరిధి ఉదయ్‌నగర్ కమ్యూనిటీ హాల్లో మల్‌రెడ్డి రంగారెడ్డినగర్, ఉదయ్‌నగర్, సూర్యనగర్, సామసరస్వతి కాలనీ, పద్మానగర్, న్యూపద్మానగర్, కిషన్‌కుమార్ ఎన్‌క్లేవ్, క్రాంతినగర్ కాలనీవాసులతో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేతలు గజ్జల మధుసూదన్‌రెడ్డి, సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఇప్పటికే అన్ని విధాలుగా అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు వెంకటేశంగౌడ్, ఓరుగంటి వెంకటేశం గౌడ్, బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, నాయకులు చేగోని మల్లేశ్ గౌడ్, ముద్ద కళ్యాణ్, శ్రీనాథ్, ఆయా కాలనీల వాసులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి : దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను చూసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, సతీమణి, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని బంజారాకాలనీలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృషితో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో తీర్చిదిద్దారని వివరించారు. ఆయా కాలనీల్లో ప్రత్యేకంగా పార్కులను అభివృద్ధి చేసి చిన్నారుల కోసం చిల్డ్రన్స్‌పార్కులను కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ట్రంక్‌లైన్ నిర్మించారని, ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసం ఎల్బీనగర్, బైరామల్‌గూడ చౌరస్తాల్లో కోట్లాది రూపాయలతో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించి వాహనదారుల ఇబ్బందులను తొలగించారని చెప్పారు. అనునిత్యం ప్రతిఇంటి ముందు అభివృద్ధి కోసం పరితపించే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించండి


బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తపేట మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ కోరారు. కొత్తపేట డివిజన్‌లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగిరి ఉదయ్ గౌడ్, వరుణ్‌చంద్ర, రమావత్ దీప్‌లాల్, ఇటిక్యాల యాదగిరి, ప్రవీణ్ గౌడ్, నిఖిల్ గౌడ్, జోగు నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



రాక్‌టౌన్‌కాలనీలో వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే యువతకు ప్రాధాన్యత

- ఎంపికైన ప్రతి లబ్ధిదారుడికి దళితబంధు
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన సాహెబ్‌నగర్ యువకులు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సాహెబ్‌నగర్ యువకులు

వనస్థలిపురం, నవంబర్ 1: యువత రాజకీయంగా ఎదిగేందుకు బీఆర్ఎస్ సరైన ప్రాధాన్యత నిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లో కొంగరి అరవింద్, పారంద అనిల్‌ల ఆధ్వర్యంలో 200 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాహెబ్‌నగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. దళిత బంధుకు ఎంపికైన లబ్ధిదారులందరికీ అందిస్తామన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుమన్‌గౌడ్, గంగం శివశంకర్, యంజాల భిక్షపతి, నీలా రాజశేఖర్‌గౌడ్, రాఘవేందర్‌రావు, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The general public are hereby informed that my client had intended to sell his hospital building with Door No. 9-10-3/32 consisting of cellar, ground+ 3 floors in Sy.No. 32 admeasuring 1436.00 Sq.Yds with buildup area around 40000.00 Sq.Fts in ward No. 9, Block-10, Roshandavula Village, SaroorNagar Revenue Mandal, under L.B. Nagar circle of GHMC which was previously covered under the old Door No. 8-7/20 within Badangpet municipality.

If any person having any claim/ objection against the said sale of the above property shall contact me/ under signed within one week form the date of this publication.

**Sd/- CH. MANMOHAN**
ADVOCATE
Garlapati Ranjith Reddy,
R/o. Plot No. 157, Flat No: 1,
Sri Nilayam, Road No.4, Alkapuri
colony, kothapet, Hyderabad.
Mobile no: 9948438228

**IN THE COURT OF HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
**O.S.NO.679 OF 2023**

Between:
1. Raziya Begum, 2. Amreen Sulthana, 3. Nasreen Sulthana, 4. Shaik Yasmeen Sulthana, 5. Shaik Sameer …Plaintiffs

And

1. The Deputy Collector and Tahsildar of Saroornagar Mandal
2. All Concerned …Defendants

To
All Concerned

**COURT NOTICE**

Please take notice that the above suit is filed for Declaration that the plaintiffs are the Legal Heirs of Late Shaik Ayub and the same is stood posted to 15-11-2023 for appearance of All Concerned either in person or through Advocate in the said Court at 10.30 am. Otherwise, the suit will be heard and decided in your absence.

**//BY ORDER OF THE HON'BLE COURT**
**SHAIK LAIQ PASHA (TS/861/2017),**
**K. ANIL KUMAR (T/S 1701/2012),**
Advocates
H.No.11-13-131/3/2 Upstairs, Road No.2 Centre, Telephone Colony Main Road, Kothapet, Hyderabad-500102.
Cell No.7330768499,9849601507

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT: L.B.NAGAR**
**O.S.NO. 713 of 2023**

Between:
Malagala Anjamma and others ...Plaintiffs

And

The Tahsildar/MRO, Saroornagar Mandal, R.R.District and others ...Defendants

To
All Concerned

Please take notice that, the above suit filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heirs of Late Malagala Ramulu in respect of his Plot No. 152 Western Part (North side), in Sy.Nos. 15 Part and 58/1, admeasuring 115 Sq.Yards, or equivalent to 96.15 Sq. Meters., in Ward No. 8, Block No. 3, Situated at Other Area (Rajivshetty Nagar) of KARMANGHAT VILLAGE, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Greater Hyderabad Municipal Corporation, within the limits of L.B.Nagar Circle, Registration Sub-District: R.O. Ranga Reddy (East), L.B.Nagar and others. Whereas the above suit was posted to 22/11/2023 for appearance of the persons who are concerned to the above persons or Late Malagala Ramulu (or) Plot No. 152 as stated supra and those are directed to appear by person or through his/her/ their advocate/s On. 22/11/2023 at 10.30 A.M, before the Hon'ble III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R.District at L.B.Nagar, otherwise the matter will be decide on merits.

( By the Order of the Court)
**Sd/- Sri K.Naga Prasad,** Advocate & Associates
O/o: Plot No.7 N/P, 11-11-189, Road No.2, Sowbagyapuram Colony, Kothapet, Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE R.R.COURT AT: L.B.NAGAR**
O.S.No. 686 OF 2023

Between:
1. Mamilla Yogeshwar Reddy, S/o. M. Satyanarayana Reddy, Aged about 48 years, Occ: Pvt Employee, 2. Mamilla Geetika, D/o. Mamilla Yogeshwar Reddy, Aged about 20 years, Occ: Student, Both are R/o. H.No. 5-6-193/2, Plot No. 512, Sri Krishna Devaraya Nagar Colony, Vanasthalipuram, L.B.Nagar, Rangareddy. ...Plaintiffs

AND

1.K. Vijaya Bhaskar Reddy, S/o. Late Narsimha Reddy, Aged about 41 years, Occ: Business, R/o. H.No. 1-50, Kurmalaguda Village, Balapur Mandal, R.R. District.
2. All Concerned ...Defendants

**NOTICE**

To,
All Concerned

That the plaintiffs filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs of late Maligireddy Lakshmi @ Mamilla Lakshmi died on 24-08-2023 and to declare the plaintiffs are the owners and possessors of the open plot No. 37, admeasuring 267 Sq.yds, in Saroornagar, Rangareddy, registered at SRO, Saroornagar and bounded by North: 25' wide road, South: Plot No. 38, East: 30' wide road and West: Plot No. 36, successors of deceased Late Maligireddy Lakshmi @ Mamilla Lakshmi died on 24-08-2023 against the defendants and the above case is posted on 16-11-2023 at 10:30 A.M., That if any person or persons having any objection or claim, they may appear either in person or through ad adcovate on 16-11-2023 at 10:30 A.M. failing which the matter will be decided baring on the documents available on records.

(By Order of the Court)
**Sd/- K. Sada Siva Reddy,** Advocate
Off: 17-1-386/SN/9, S.N.Reddy Nagar, Saidabad, Hyderabad. Cell: 9848996050